కథానిక

రుద్రాభట్ల నరసింగరావు

# ప్రేమకానుకలు

రచయితగా చావలేక మేష్టరుగా బ్రతుకు తలుచుకున్న సత్యానికి వచ్చిన ప్రేమకానుక ఏమిటి? అది ఎల్లా వచ్చింది?

సత్యానికిప్పుడున్న పెద్ద ఆశ- పట్టాభి రోడ్డులో వస్తా యిచ్చే నిమ్మకాయ మజ్జిగ తాగాలని వేసంగి సెలవు లిచ్చేగన్న మాటే గాని పేపర్లుదిద్దలేక బుర్ర వేడెక్కి పోతూవుంది

మెయిన్ రోడ్డంట నడుస్తున్నాడు సత్యం. ఈ జనాన్ని చూసినప్పుడల్లా తన నైతికాధిక్యత (?) ఫీలయి మిగతా వాళ్లంతా నేల బారుగా జీవిస్తున్నట్టు తలుస్తాడు.

సత్యం రచయిత.

ఉపాధ్యాయుడూ, రచయితా చెప్పే దాంట్లో మాటవీమో గాని వారి వారి చేతుల్లో మట్టుకు అర్థం ఉండదనేది భారత్ సరిహద్దుల మధ్య (ఆక్రమిత ప్రాంతాలు సహా) తిరుగు లేని సత్యం.

వాళ్లిద్దరూ విడి విడిగానే దరిద్ర దేవతకి ప్రియులైనప్పుడు, రచయితగా చావలేక మేష్టరుగా బతికదల్చుకున్న సత్యం ఆమెకి ప్రియతముడని చెప్పి మాటల పొదుపు ఉద్యమాన్ని చెప్పి పొడవాలా?

దరిద్రాన్ని వరించేటంత నైతికోన్నతికి (లేక అధోగతికా?) పోయేడు సత్యం అతని నీతులు చాలా గొప్పవి అయితే పరిస్థితుల ఒత్తిడికి లొంగి తన ఆదర్శాలకి భంగం కలగని రీతిని అనీతులని కొంచెం సడలిస్తూ ఉంటాడు

ఉదాహరణకి: డబ్బు గణించాలనే తాపత్రయం పాపం కాని సాహిత్యం ద్వారా ప్రయత్నించవచ్చు. కట్నం పుచ్చుకోడం ఘోరపాపం ఉద్యోగం చేస్తున్న పిల్లని చేసుకోడం గత్యంతరం.

ప్రస్తుతం సత్యం ఓ గ్రామ సేవికని ప్రేమిస్తున్నాడు. పార్వతి అనీ, సార్థక నామధేయ ఆమె మేనిచలువు అమావాస్య చీకట్లని తెల్ల బోయేట్టు చేయగలదు. కాని ఎంచక్కని కన్నూ ముక్కూ తీరుతో, నేరేడు పండులా నిగ నిగ లాడుతూ వుంటుంది. ఆమె కళ్లు! ఎంకళ్లనీ. అవి! ఆదికవినించి ఆధునిక కవి వరకూ అంతా ఇచ్చిన కలువలూ, జలద్రాలూ, చేపలూ, చుక్కలూ వగైరా ఉపమానాలనే వెక్కిరించి నీచోపమలుగా తిసి పారేసే కన్లు

సత్యం ఈ సౌందర్య భావనలో మునకలు వేస్తూ, పేవ్‌మెంటు మీద గుంపులుగా చేరి మాట్లాడుకుంటున్న ఆంధ్రులని తప్పించుకుని ముందుకు వెళ్తున్నాడు అతనికి వాళ్ల మాటలన్నీ అశ్రుతులుగా వినిపిస్తున్నాయి.

'1-4-58కి అసలులో ఉన్న పేస్కేళ్ల ప్రకారం నాకు...'

తేళ్లు పాకినట్టయింది సత్యానికి. ఈ మేష్టర్లకి మరో ఆలోచన లేదు.

'వాచీ కొన్నావుటోయి? మొన్న బోనసు బాపతా?'

వీళ్లు ఎల్. ఐ. సీ గుమస్తాలమని ప్రపంచానికి అనుక్షణం తెలియ చేస్తూ ఉంటారు.

'మోడరేషన్ ఉంటుందిలేవోయ్. పర్వా లేదు.' ఈ విద్యార్థుల వేషంలో మట్టుకు ఉండదు.

సినీమా తారల సహసనామాలూ, వార పత్రికల్లోని విట్లూ వినబడుతూనే ఉంటాయి.

ఎంత మంది ఎన్ని రకాలుగా చెప్పినప్పటికీ ఈ యుగలక్షణం 'బోర్‌డమ్' అనిపిస్తోంది సత్యానికి.

చౌరాస్తాకి వొచ్చేడు. గంటలూ హారన్‌ల మోత నరేసరి పూలకొట్లు దగ్గిరా, గాజుల దుకాణాల్లోనూ వేర్వేరు తరగతుల ఉద్యోగస్థులు కొన్న చీరలున్నాయి.

'ఈ ఆడవాళ్లకేం కష్టం సుఖం తెలీదు' ఉద్యోగం చేసుకుంటూ, సింపుల్‌గా ఉండే తమ సోదరీ మణుల్ని చూసి అయినా సిగ్గు తెచ్చుకోరు.' అనుకున్నాడు. ప్రేమమహిమ!

'పైలట్ పెన్ను సార్ కావాలా'

టక్కున ఆగి ఆ మాటలన్న మనిషివైపు చూశాడు సత్యం. పేంటు ఎర్ర వేసుకుని పద హారేళ్ల నల్లని కుర్రాళ్లొకడు కనకింటె నల్లని పెన్నుని చూపుడు బొటన వేళ్లమధ్య పట్టుకుని చూపిస్తున్నాడు.

ఆ కుర్రాడు చిరునవ్వు నవ్వుతున్నాడు. కాని అది భయాన్ని దాచుకోడానికి నవ్వే నవ్వులా కనబడింది సత్యానికి.

తనచుట్టూ జనమే. కాని ఎవరిపనుల్లో ఎవరి కబుర్లలో వాళ్లు మునిగి ఉన్నారు

'ఇంకో చేపతీసుకో. చేపతక్కువ రెండు కేజీలు చెల్లియ్య.'

'కిట్టదు తల్లీ'

'బ్రాహ్మడికిచ్చుగోడానికా అన్యాగా రూ?'

'ఆ. బ్రాహ్మడు కూడామ నా మొహానికి ఈ యేడింకా ఒక్క మామిడి పండు రుచి చూళ్లేదు'

అని పళ్లదుకాణం దగ్గర.

• రెండు పెళ్లిచ్చి అబ్బాయి ఉద్యోగంకూడా వాళ్లే వేయించుకుంటానన్నారు గాని, పిల్ల కొంచెం అస్ఫుటంగా ఉంటుందని ఆడవాళ్లొప్పుకోడంలేదు!'

'అని ఓపక్క.

'అసలు నడుగుడూ [illegible]గా [illegible] హాలు వాణ్ణి అడువుంపే మందాం!

అని ఇంకో పక్క

పెన్ను చేతిలోకి తీసుకుంటూ 'ఎంత?' అనడిగేడు సత్యం

'రెండున్నర'

మేడిన్ జపాన్. కొత్తదిలా వుంది సొంతం అయితే అంత తక్కువ చెబుతాడా?

కేప్‌తీసి మ్యూగర వేలితో తడిమేడు. దానిమీద ఓ గిలుపు గీకేమాస్తూ 'మ్యూపగి

లింది. నాకొద్దు.' అంటూ పెన్ను ఇచ్చేయ బోయాడు సత్యం.

'స్క్రూ పగిలిందా? సరిగ్గా చూడండి. స్క్రూ పగిలితే సిరా కారిపోకుండా ఉంటుందా?'

తనవస్తువు గురించి ఆత్మ విశ్వాసం ఉన్న వర్తకుడు కొనుగోలుదారు అజ్ఞానాన్ని వెక్కిరించడం అంతా వుంది ఆ కుర్రాడి మాటల్లో.

హుఁ. సానికూడా వెక్కిరిస్తుంది తనదగ్గర కొచ్చే మొగాళ్లని.

ఈ జాతి వాళ్లంతా తమ అవినీతికి సిగ్గు పడరు. ఎదటి వాళ్లని తమ లెవెల్ కి దింపగల్గు తున్నప్పుడు గర్వపడతారు.

తమ్ముడు డబ్బు పంపమని రాసిన ఉత్తరం జేబులోంచి తీసి దానిమీద పెన్నుతో 'శ్రీరాములు' అని రాశేడు సత్యం.

'సన్నంగా రాయడంలేదు. పాళీ పైలట్ కాదు ఇంద.'

'పైలట్ పాళీ కాకపోతే దమ్మిడీ యివ్వొద్దు.'

నిజమే దొంగసొత్తు కొనడానికి భయపడి తను ఇన్ని అబద్ధాలు కలిపిస్తున్నాడు. అయినా భయమెందుకూ? చవకిలో పెన్ను వొస్తూంటె వొగులుకుంటారా ఎవ్వరైనా? తన కిప్పుడటి అవసరం కూడాను.

'మీ లేఖిని మౌనం వహిస్తూందేం?' అని ఒకరచయిత మిత్రులు లేఖలు రాశేరు. దానికి వాళ్ళ లేఖిని వాళ్లకేం తెలుసు? ఆ రిజిస్టర్లో ఎవరో ఒక మేష్టారు పెన్ను పుచ్చుకుని పంతికం పెడుతున్నాడు.

ఎన్నాళ్ళని ఇలా?

'ఏం, తీసుకుంటారా?'

'నాకొద్దు'

'ఏవిఁ స్తారుమరి?'

'అసలు నాకొద్దు? అంటూనే ఉన్నాడు గాని అక్కణ్ణుంచి కదలడంలేదు. ఆశ పీడ స్తోంది అహం. గొప్ప నైతిక నిలువలుగల సత్యం, తను, ఇలా దొంగసొత్తు కొనడమా అని- అడ్డు పడుతోంది.

'ఎంత కావాలో అడగండి సార్.' అల్లగాజుల దుకాణంలోంచి తన వర్తమాన వర్ధమాన ప్రేయసి పార్వతి దిగుతోంది.

ముచ్చెమటలు పోశాయి సత్యానికి. ఆమె ప్రేమకి తనకన్న ఒకే ఒక్క క్లెయిము తన నీతి. అదెంత గొప్పదని ఆమెకి వెల్లడయిపోతే ఇంకేముంది?

'ఏం తిస్తారు?'

మరీ తక్కువకి అడిగి వీణ్ణి వొదిలించుకోడం కంటె మరో మార్గంలేదు.

'రూపాయి'

'రూపాయా!!' అని ఆశ్చర్యం కనబరి ... ఆ కుర్రాడు. 'రూపాయిన్నర ఇవ్వండి.' అన్నాడు తగ్గి.

ఇహ అనుమానంలేదు. ఇదే సొంతం అయితే 'రూపాయా! పైలట్ పెన్ను రూపాయా!? ఎప్పుడైనా పెన్ను కొన్న మొహమేనా?' అని నాలుగు ఝాడించి వుండేవాడు.

పార్వతి వొస్తోంది.

'నాకక్కర్లేదు' అంటూ పార్వతికి వ్యతిరేక దిశలో ఓ అడుగు వేశాడు.

'అసలు మీ దగ్గర డబ్బులున్నాయా ఇప్పుడు?... సరే... తీసుకోండి.'

సత్యం ఆలోచనకి తావివ్వకుండా ఆ పెన్ను తీసుకుని పేంటు జేబులో పెట్టుకుంటూ ఆ కుర్రాడికో కొత్త నోటిచ్చాడు.

'ఇందాక ఒకాయన అరగంట బేరవాడి ఆడిచివరికి అరువడిగాడు. మరో పావలా అయినా...' అన్నాడు ... నడుతున్నట్టు ఆ కుర్రాడు.

'ఊఁ' అనిగాని 'ఇవ్వను' అనిగాని చెప్ప కుండా కనీసం ఆ కుర్రాడివైపు మరోసారి చూడనయినా చూడకుండా వొచ్చేస్తున్నాడు సత్యం.

'మేస్టారూ'

గుండె ఆగింది. బండి ఆగింది.

పార్వతి పిలుస్తోంది. ఆమె అంతే. ప్రేమ నేర్పిన గురువుని పేరెట్టి పిలవడం ఆమెకు బాగులేదేమో.

తన కెందుకింత భయం. పెన్ను దొంగ సొత్తే అయినా దొంగసొత్తు కొనడం అనుభవం ఎలా వుంటుందో చూద్దామనికొన్నాడు తను. రచయిత రకరకాల అనుభవాల్ని పేర్చికుంచాలి గదా.

కొంచెం కుదుట బడ్డాడు సత్యము.

'ఎప్పణ్ణుంచి సెలవులు?' అంటూ అతన్ని సమీపించింది పార్వతి.

చెప్పేడు.

'పే డియ్యే కలిపి సైన్టీ ఇచ్చేస్తున్నారా మీకిప్పుడు?'

'దాని మాకెలా వున్నా సన్నబియ్యం కలిపేసి తంటా తెచ్చుకున్నా నివాళ,' అన్నాడు గంభీరంగానే. 'ఈ నౌకరీ అమ్మాయిల్లో భావుకత్వం ఇంకి పోయిందా?' అని విసుక్కుంటూ.

'పాకజాతులు గదూమరి!' అని పకపక నవ్వింది అతని మాటల్ని గొప్ప 'విట్టు'గా గ్రహించి.

పక్క దుకాణంలోని మల్లెల మాలలు గాలికి కదిలి ఆ నవ్వుని అనుకరించడానికి వ్యర్థ ప్రయత్నం చేశాయి.

కరిగి పోయేడు సత్యం.

ఎన్నాళ్లిలా? హోటల్లో తినరాదూ?'

ఆ కళ్ల అంచులోంచి ఎంతదయని అమృతంలా వర్షిస్తోంది తనపైన.

'పే. డి. ఏ కలిపేశాక.' ఇద్దరూ నవ్వుకున్నారు.

సిటీబస్సు గద్దలా వొచ్చి ఆతన్నాంగిని తన్నకుపోయింది.

నిమ్మకాయ మజ్జిగకి నీళ్లొస్తున్నాయి ... సత్యం. సందుల్లోంచి త్వర త్వరగా నడుస్తున్నాడు. ఎవరో తనని ఈనకరిస్తున్నట్ట భ్రమ

వెనకనుంచి ఒకతను తొందరగా నడచి వొస్తున్నాడు. ఏక్షణంలో అతను కాలర్ పట్టుకు నిలుపుతాడేమో అని, వొణుకుతూ నడుస్తున్నాడు సత్యం.

అతనే పనిమీద పోతున్నాడో, సత్యం వంకయినా చూడక ఆతన్ని దాటిపోయాడు.

(తరువాయి 35 వ పేజీ)

చేతులు విడిపించుకుని లేచి ప్లాట్ ఫారం మీదికి వెళ్ళింది వసుంధర.

రమణ కూడా వెళ్ళాడు.

బొంబాయి మెయిల్ వెళ్ళి పోయింది. ప్రయాణీకులూ, బిచ్చగాళ్ళూ, పోర్టర్లూ అడ్డదిడ్డంగా ప్లాట్ ఫారమ్మీదే పడుకుని నిద్ర పోతున్నారు. అర్థరాత్రి అయినా టీ దుకాణం వేడి వేడిగా సాగుతూంది.

"వసూ!"

నడుస్తున్న మనిషల్లా ఆగింది.

"నువ్వు నాతో వచ్చేయి వసూ!"

అవతలి ప్లాట్ ఫారమ్మీద ఏదో ఇంజను అరిచింది భొవురుమని.

వసుంధర మళ్ళీ అడుగులు వెయ్య సాగింది. రమణ ఏమీ మాట్లాడలేదు.

"వద్దు రమణా వద్దు... నేను దేనికీ తగను. నువ్వన్నా హాయిగా వుండు లలితతో—"

"వసూ! లలిత చోటులేకే నిన్ను రమ్మని అడుగుతున్నాను—"

"ఆ?"...వసుంధర నడక ఆగింది.

పెద్దగా చప్పుడు చేసుకుంటూ గూడ్సు బండొకటి వాళ్ళని దాటివెళ్ళింది.

"అవును వసూ! లలితలేదు. ఆరునెల లయింది. అందుచేత అడుగుతున్నాను."

తల అడ్డంగా వూపింది వసుంధర.

"రమణా!" అంది. అతడు ఆమె మొహాన్నే చూస్తున్నాడు. ఏదో చెప్ప బోయింది. ఎన్నో చెప్పాలనుకుంది. కాని ఏమీ చెప్పలేదు

తలవూపుతూ మళ్ళీ అడుగులు వెయ్య సాగింది ప్లాట్ ఫారం ఇంకా వుంది. కాని పైన రేకుల గొడుగు ఆగిపోయింది

"నా అమ్మాయి అరుణకు ఆరునెలలు నిండి చావం కాలేదు. దానికి అమ్మ కావాలి వసూ!" గిరుక్కున ప్రక్కకు తిరిగిచూచింది వసుంధర.

"అవును వసూ, అవును—"

వసుంధర నవ్వింది.

అతడామె చేతిని తీసుకున్నాడు.

వసుంధర వెళ్ళి ఆకాశం క్రింద నిల్చుంది— రమణతో— అమ్మ ప్రేమలా ఆవరించివుంది ఆకాశం.

నల్లటిపిల్ల నవ్వినట్లుగా వున్నాయి నక్షత్రాలు.

## ప్రేమకానుకలు

(17 వ పేజీ తరువాయి)

ఎవరయినా తన మొహం చూస్తారేమో అని సిగ్గుగా ఉంది. తలొంచుకు నడుస్తున్నాడు.

ఛ ఛ! అనుభవం ఎంత చేదైనది! అనుభవాల్ని వాటి స్మృతుల కోసం ప్రేమించాలి, అంతే. అప్పుడే చాలవీధులు దాటేడు. ఇహ ఫర్వాలేదు. పేంటు జేబు తడుముకున్నాడు. భద్రంగా ఉన్న పెన్ను అతనిలోకి ఆ కుర్రాడిపై జాలిని పంపింది.

పాపం. ఆఖరుసారి అడిగిన పావలా అయినా ఇవ్వవలసింది. అందాకా ఎందుకు? పెన్ను అంత చవకలో అమ్ముకుంటున్న అతని వైపు సానుభూతి నిండిన ఒక్క చూపయినా బరపలేదే?

అయినా తనుమాత్రం ఏం చెయ్యగలడు?

ఆ కుర్రాడి మొహంలో అవసరానికి అమ్ముకుంటున్న వాడి దైన్యానికి బదులు, భయం తొంగి చూస్తున్న కొంటెనవ్వు కనబడుతూ ఉంటే తన కతనిమీద జాలెలా పుడుతుంది?

ఏమో. తన ఊహాలు తప్పు కాకూడదూ? అతనొక పేదవిద్యార్థి. ఎవరో దాతనాశ్రయించి కలం కొనుక్కున్నాడు ఇప్పుడు తల్లికో చెల్లికో జబ్బు పెన్ను అమ్మి మందు కొంటే గాని వాళ్ళు బతికే దారిలేదు.........ఇలా ఊహించుకుంటే తనుచేసిన పాపానికి నిష్కృతి ఉంటుందా?

గదికొచ్చేడు. గుర్తుగా పెట్టుకున్న అగ్గిపెట్టె తడుముకుని తీసి ఆతృతగా దీపం వెలిగించెడు. పెన్నుతీసి చూశాడు. రాసిచూశాడు ముచ్చటైన పెన్ను.

ఇదే ఎవరైనా ప్రెజెంట్ చేసి వుంటే వాళ్ళని జీవితాంతం జ్ఞాపకం పెట్టుకునే వాడే తను.

నిట్టూర్చి కేప్ పెడుతున్నాడు సత్యం. అది పట్టడంలేదు. తీసి కేప్‌లోకి చూశాడు దీపం దగ్గిర. ఓ కాగితం అడ్డుతోంది.

చీపురు పుల్లతో దాన్ని బయటికి తీశాడు

సన్నంగా మడతపెట్టి వుంది

సోమరి కుతూహలంతో దాన్ని విప్పేడు.

ఆశ్చర్య పోయేడు. దానిలో ఉన్నవి రెండుముక్కలు.

'ఎన్నాళ్ళబట్టో కోరిక. మనగుండెలకి దగ్గిరగా— మీ జేబులోనూ, నా జాకెట్టుకీ— ఉన్న వస్తువులని ఒకరి కొకరు కానుకలుగా ఇచ్చుకుని, మన ప్రస్తుత దూరాన్ని కొంత మాయం చెయ్యాలని.

'ఆషాఢ మేఘంలా ఆ వున్న ఆ కుర్రాడెవరో పోల్చుకున్నారా ఇప్పటికయినా?'

ఇదీ తను 'అన్ ఇమేజినేటివ్ వర్కింగ్ గర్ల్' గా భావిస్తున్న పార్వతి రాసిన లేఖ.

పెన్నుని ముద్దు పెట్టుకుని పెదవులు సిరా చేసుకున్నాడు సత్యం—ప్రేయసి కళ్ళని ముద్దిడుకొని కాటుక చేసుకునే పూర్వ నాయకుల్ని అనుకరిస్తూ.

—


చదవండి — చందాదారులుగా చేరండి.

ఆంధ్రుల అభిమాన పక్షపత్రిక

చుక్కాని

సాలు చందా 4-50 విడిపత్రిక 20 నయాపైసలు


